క్లుప్తంగా

కంఠమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

మోతె : మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామి సురమాంబ కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. గురువారం ఉదయం ఆలయంలో మామిడి తోరణాల అలంకరణ, మాలధారణ, విభూతిధారణ నిర్వహించారు. శుక్రవారం ఉదయం జలబిందెల మహోత్సవం, శివపార్వతుల పూజ ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రం బోనాలతో ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి నైవేద్యం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. గౌడ కులస్తులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘం సభ్యులు కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

అల్పాహారం పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన కోల్లపూడి శ్రీనాథ్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం పట్టణంలో అనాథలు, వృద్ధులకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలో కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేయించారు. కార్యక్రమంలో కె.సుజాత, శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలో 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా మండల వ్యాప్తంగా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ హరీష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న పందిరి నాగిరెడ్డి

మునగాల : మండలంలోని ముకుందాపురంలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో గురువారం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. హైకోర్టు న్యాయవాది, కోదాడ పట్టణానికి చెందిన నారపరాజు నరసింగరావు–ఉమామహేశ్వరి దంపతుల సహకారంతో పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు దంపతులను నాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత నరసింగరావు దంపతులు, ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ ఇమ్మడి సతీష్‌బాబు, సభ్యులు పనస నాగేశ్వరరావు, నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, నర్రా శ్రీపాల్‌రెడ్డి, రామకృష్ణ, నాగరాజు, భవ్య, సత్యసాయి సేవాసమితి సేవాదళ్ సభ్యుడు ఎర్రపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ చిహ్నం మార్పు సబబు కాదు

మునగాల : తెలంగాణ చిహ్నంలో ఉన్న చార్మినార్, కాకతీయ తోరణం, జయ జయహే పాటలో ఉన్న పదాలను రాచరికపు ఆనవాళ్ల పేరుతో తొలగించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సబబు కాదని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన మునగాలలో విలేకరులతో మాట్లాడారు. చిహ్నంలో చార్మినార్ వంటి చారిత్రాత్మక కట్టడాలను తొలగించకుండా, జయజయహే తెలంగాణ పాటలోని పదాలను తొలగించకుండా అవసరమైతే తెలంగాణ అస్తిత్వాన్ని ఇంకా ఇనుమడింప చేసే కొత్తవాటితో పాటు తెలంగాణ పోరాటంలో అమరులైన వారి కోసం, ఉద్యమకారుల కోసం తెలంగాణ ఆకృతిని ప్రతిబింబించే విధంగా పొందుపర్చాలన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రివర్గం పునరాలోచన చేసి మార్పును తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతి తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు, కవులు రాజకీయాలకతీతంగా స్పందించాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు.

వీధి లైట్లు వెలగక అంధకారంలో జానకీనగర్

చిలుకూరు : మండలంలోని జానకీనగర్ గ్రామంలోని వీధుల్లో విద్యుత్ లైట్లు రాత్రి సమయంలో వెలగడం లేదు. దీంతో గ్రామం రాత్రి సమయంలో అంధకారంలో ఉంటుంది. విద్యుత్ లైట్లు గత కొంత కాలంగా వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు, సిబ్బందికి తెలియజేసినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలకు గల లైట్లకు మరమ్మతులు చేసి రాత్రి సమయంలో విద్యుత్ లైట్లు వెలిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హడలెత్తిస్తున్న శునకం!

- మూడు నెలల వ్యవధిలో దాదాపు 70 మందిపై దాడి
- పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న స్థానికులు



కుక్కకాటుకు గురైన పిల్లుట్ల పుల్లయ్య, కాలుపై గాయం

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో కనిపించిన వారిని కరుస్తూ ఓ వీధి కుక్క హడలెత్తిస్తోంది. గ్రామంలోని ప్రజలను ముప్పుతిప్పలు పెడుతూ మూడు చెరువుల నీరు తాపిస్తోంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మూడు నెలల వ్యవధిలో నారాయణపురం, సీత్లాతండా గ్రామాలకు చెందిన 70 మందిని పైగా ఆ కుక్క కరిచింది. గ్రామ శివారులోని శ్మశాన వాటిక, చెరువు పరిసరాల్లో ఉంటూ గ్రామంలోకి సైలెంట్‌గా వస్తూ కనిపించిన వారిపై దాడి చేసి పరారు అవుతోంది. దీంతో గ్రామస్తులతో పాటు గ్రామానికి వివిధ అవసరాల నిమిత్తం, గేదెలను పశువైద్యశాలకు తీసుకొని వచ్చే రైతులు సైతం కుక్క కాటుకు గురవుతున్నారు. దీంతో పలువురు బాధితులు చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఆర్థికంగా ఉన్న వారు ప్రైవేటు ఆస్పత్రుల్లో యాంటీ రేబీస్ ఇంజక్షన్‌లు వేయించుకుంటున్నారు.

తప్పించుకొని తిరుగుతూ..

కాగా, మూడు నెలలుగా కుక్క కాటుకు గురైన పలువురు గ్రామ నారాయణపురం పంచాయతీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో సిబ్బంది కుక్కను పట్టుకునే ప్రయత్నం చేసి విఫలం అవుతున్నారు. ఇక పలువురు బాధితులైతే కుక్కను చంపివేయాలని కొందరికి డబ్బు కూడా ఇచ్చారని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ప్రతిరోజూ వారు పని కట్టుకొని కర్రలతో వెంటాడుతున్నా కుక్క మాత్రం దొరకడం లేదని. శ్మశానవాటిక, చెరువు మధ్యలో ఉంటూ ఆ ప్రదేశాలకు వెళ్లేసరికే ముందుగానే పసిగట్టి అక్కడి నుంచి పారిపోతోందని అంటున్నారు.

కుక్క కాటుకు గురైన బాధితులు..

గ్రామానికి చెందిన పిల్లుట్ల పుల్లయ్య బట్టలు ఉతికేందుకు వెళ్తుండగా కుక్క కాలుపై కరిచి పరారైంది. నారాయణపురం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య ఇంటికి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చి కరిచింది. సీత్లాతండాకు చెందిన రైతు గేదెలను చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్తుండగా కాలుపై కరిచింది. కూరగాయలు అమ్ముకొనేందుకు వచ్చిన పలువురు మహిళలను, గ్రామంలో జరిగే వేడుకలకు వచ్చే వారిని కుక్క కాటేసింది. గ్రామానికి చెందిన మండవ అనంతి, కమదాని మట్టయ్య, గుండు వెంకట్రాది, సుల్తాన్ రత్తయ్య, మేస్త్రి షేక్ ఖాసీం ఇలా చెప్పుకుంటూ పోతే బాధితుల లిస్ట్ చాంతాడు అంత ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి



గడ్డిపల్లి విత్తన శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ చరమందరాజు

గరిడేపల్లి : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. గురువారం గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి విత్తన శుద్ధికేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తన డీలర్లు విత్తన ప్రొసెసింగ్‌ల రికార్డులను సరిగా నిర్వహించాలన్నారు. విత్తన నిల్వలకు సంబంధించి స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ టీమ్‌లు ప్రతిరోజూ అన్ని ప్రొసెసింగ్ యూనిట్లు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. సరైన ప్యాకింగ్ లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈట సైదులు, వ్యవసాయ అధికారి ప్రీయతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కాలు విక్రయించవద్దు

అర్వపల్లి : ప్రభుత్వ నిషేధిత గుట్కాలను విక్రయించవద్దని అర్వపల్లి ఎస్ఐ ఎస్‌కె. యాకూబ్ కోరారు. గురువారం అర్వపల్లిలోని కిరాణదుకాణాలు, పాన్ షాప్‌లను తనిఖీ చేశారు. గుట్కా, పాన్‌పరాక్, అంబర్ పొట్లాల విక్రయాలను ప్రభుత్వం నిషేధించిందని చెప్పారు. దుకాణదారులు నిషేధిత వస్తువులను విక్రయించకూడదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి విక్రయాలు జరిపితే టాడా యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



మఠంపల్లి : మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్



మునగాల : విత్తనాల దుకాణంలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఎస్ఐ



హుజూర్‌నగర్ : విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ సైదిరెడ్డి, ఏఈఓ రియాజ్

మఠంపల్లి : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనాల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు కూడా అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఈఓలు భవన్, ఝాన్సీ, శ్రావ్య, విత్తనాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ, కల్తీ విత్తనాలు అమ్మితే కేసులు తప్పవు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : నకిలీ, కల్తీ విత్తనాలు అమ్మితే కేసులు తప్పవని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చింతలపాలెంలో విత్తనాలు, పురుగు మందుల దుకాణాలను ఏఈఓ రియాజ్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాల అమ్మకాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

మునగాల : కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బి.అనిల్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆయన స్థానిక పోలీసులతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రిటైర్మెంట్ తర్వాత సేవ చేయాలి



రిటైర్డు ఉద్యోగులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల, తదితరులు

కోదాడరూరల్ : ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపుతూనే సేవా కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో పలువురి రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి మాట్లాడారు. వృద్ధాప్యంలో మానసిక సమస్యలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు, యువత సన్మార్గంలో నడిచేలా రిటైర్డ్ ఉద్యోగులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ అనంతరం వారిని శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, కోదాడ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, లక్ష్మీనర్సయ్య, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

రామాలయంలో వైభవంగా మండల పూజ



గణపతి పూజ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో గురువారం మండల పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితుడు నెమ్మని వెంకటరమణ, ఆలయ ప్రధాన పూజారి అశాషల వేద మంత్రోత్సవాల మధ్య గోపూజ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, పుణ్యాహవచనం, సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం, మూలమంత్ర సహిత సుదర్శన హోమం, ప్రసాదాల వితరణ నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాచకొండ రామచందర్‌రావు, చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, రావులపల్లి ప్రసాద్, నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, మురారిశెట్టి రమేష్, గోల్ల సుధాకర్, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, వై.వెంకట్‌రెడ్డి, జెట్టి వెంకన్న, వేణుగోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, కొణతం చిన లచ్చిరెడ్డి, పాల్వాయి గోపాలకృష్ణ, శివ, శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

కార్మికులకు అండగా సీఐటీయూ జెండా



కోదాడరూరల్ : సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న ముత్యాలు



మునగాలలో సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న స్వరాజ్యం

కోదాడరూరల్ : కార్మికులకు సీఐటీయూ జెండా అండగా నిలుస్తుందని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం కోదాడ పట్టణంలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సీఐటీయూ ఆవిర్భావం నుంచి నేటివరకు దేశంలో కార్మిక, కర్షకుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తుందని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మన్యం లింగయ్య, గడ్డమీద శ్రీను, వెంకన్న, సైదులు, లింగమూర్తి, ప్రసాద్, శ్రీకాంత్ ఉన్నారు.

మునగాలలో..

మునగాల : మండల కేంద్రంలో సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘం సీఐటీయూనే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, హమాలీ యూనియన్ జిల్లా నాయకులు మైసయ్య గౌడ్, జానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేంద్రబాబు, నాగరాజు, కోల ఆంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల నాయకులు రేణుక, ఉదయమ్మ, వెంకటరత్నం, శ్రీను, మోహన్, ముత్తయ్య, అంజి, సైదులు, భిక్షం, రవి, రమేష్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక బీజేపీని కట్టడి చేయాలి

గరిడేపల్లి : కార్మిక వ్యతిరేక బీజేపీని కట్టడి చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ద్రోహం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో కందుల వెంకన్న, జూలకంటి భిక్షంరెడ్డి, సాయి నర్సయ్య, వెంకన్న, రాములు, సతీష్, కిషోర్, విద్యానాయక్, రవి, శ్రీను, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఆ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శిల్ప కళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు యల్క సోమయ్య, వేణు, వెంకన్న, ముస్తఫా, నాగరాజు, నాగేశ్వరరావు, వెంకట్, సాంబయ్య, రాజు, నారాయణమ్మ, సాజిద్, సైదులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో..



హుజూర్‌నగర్‌లో..

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు



కోదాడరూరల్ : రైతులకు జీలుగ విత్తనాలు అందజేస్తున్న ఏడీఏ, ఏఓ

కోదాడరూరల్ : వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు జీలుగ (పచ్చిరొట్ట) విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏడీఏ మార్తి గోజగోపాల్ తెలిపారు. గురువారం కోదాడ, కాపుగల్లు పీఏసీఎస్‌లో రైతులకు జీలుగ విత్తనాలు అందజేసి మాట్లాడారు. 30 కేజీల బస్తా ధర రూ.2790 కాగా ప్రభుత్వ సబ్సిడీ రూ.1674 పోనూ రైతులు రూ.1116 చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్‌తో ఏఈఓలను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ పాలెం రజిని, సీఈఓలు వెంకటేశ్వర్లు, జానివియా, రైతులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..

నేరేడుచర్ల : వానాకాలం సీజన్‌కు సంబంధించి నేరేడుచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జావీద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల జీలుగ విత్తనాలను రైతులకు రూ.1116 ధరకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు జీరాక్స్‌లను రైతులు కార్యాలయంలో అందజేసి విత్తనాలు తీసుకెళ్లాలని తెలిపారు. జూన్ 3వ తేదీ నుంచి విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, పుణ్యాహవచనం, మాన్యసూక్తంతో అభిషేకం, సహస్రనామార్చన, ఆకుపూజ, అష్టోత్తరం, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మాసంపల్లి సైదులు, అర్చకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు

హనుమాన్ జయంతికి ఏర్పాట్లు పూర్తి



ముస్తాబైన శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తూముల వీరస్వామి తెలిపారు. గురువారం ఆయన దేవాలయంలో విలేకరులతో మాట్లాడారు. వేడుకల్లో హనుమాన్ మాలధారులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జయంతి సందర్భంగా హనుమాన్ పతాకావిష్కరణ, అఖండ దీపారాధన, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీహనుమాన్ భక్త సమాజం, శివభక్త సమాజం, భక్తబృందం పాల్గొననున్నట్లు తెలిపారు.

కులగణన చేపట్టకపోతే బీసీలకు అన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

హుజూర్‌నగర్ : కులగణన చేపట్టకపోతే బీసీలకు మళ్లీ తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కోరారు. జన గణనతో పాటు కుల గణన చేపట్టి ఆయా కులాలకు జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రస్తుతం ఉన్న 20 శాతం రిజర్వేషన్లను 45 శాతానికి పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు గోవిందరావు, రాయల వెంకటేశ్వర్లు, నరసింహాచారి, శ్రీను, దీప, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లను అరికట్టాలి

మునగాల : రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న అక్రమ డొనేషన్ వసూళ్లను అరికట్టాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంపటి సైదులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మేనేజ్‌మెంట్ సీట్లతో పాటు కన్వీనర్ కోటా సీట్లకు ప్రైవేటు కళాశాలలు లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. కళాశాల స్థాయి ఆధారంగా డొనేషన్ల కింద రూ.రెండు లక్షల నుంచి పది లక్షల వరకు ఆయా కళాశాలలు వసూలు చేస్తున్నాయని అటువంటి కళాశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యామండలి అధికారిని కోరారు. కన్వీనర్ కోటా సీట్లలో కూడా సైడింగ్ చేస్తూ సీట్లను మిగుల్చుకొని యాజమాన్యాలు అమ్ముకుంటున్నట్లు ఇప్పటికే తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. బీసీ విద్యార్థుల ఫీజులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలని కోరారు. పేద విద్యార్థులు డొనేషన్లు కట్టలేక ముఖ్యమైన కోర్సుల్లో చేరలేకపోతున్నారని వాపోయారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన అల్లి భారతమ్మ ఇటీవల మృతిచెందారు. దీంతో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబీకులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే నెల్లుట్ల లహరి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వైద్య ఖర్చుల కోసం రూ. 3వేలు అందజేశారు. నాయకులు డాక్టర్ తాడూరి రామకోటి, డాక్టర్ గడ్డం వెంకన్న, బయ్య కృష్ణ, గుండగాని యాకస్వామి, వల్లెపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.